GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 200 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : మార్చి 05-2024 | పేజీలు : 3

## అధ్యక్ష రేసులో నిక్కీ హేలీ తొలి విజయం

- వాషింగ్టన్ డీసీలో ట్రంప్‌పై గెలుపు

**టీ మీడియా, మార్చి 4, న్యూయార్క్:**

అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీల్లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు బ్రేక్ పడింది. ఆదివారం జరిగిన వాషింగ్టన్ డీసీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్‌పై భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఘన విజయం సాధించారు. దీంతో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న హేలీకి ఈ ఎన్నికల్లో తొలి విజయం దక్కినట్లైంది. వాషింగ్టన్ డీసీలో ఉన్న 22 వేల ఓట్లలో నిక్కీ హేలీకి 63 శాతం ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు 33.2 శాతం ఓట్లు వచ్చాయి. ఇక ఇక్కడ 2020లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్‌కు 92 శాతం ఓట్లు సాధించారు.



# 140 కోట్ల మంది ప్రజలే నా కుటుంబం

- తెలంగాణ అభివృద్ధికి అనేక నిధులు వెచ్చించాం
- ప్రధాని మోదీ

**టీ మీడియా, మార్చి 4, ఆదిలాబాద్:**



ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఆదిలాబాద్‌లో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. మోదీకి కుటుంబం లేదని ప్రతిక్షాలు విమర్శిస్తున్నాయని, మోదీ జైలుకు వెళ్లలేదని, రాజకీయాలు రావని అంటున్నారని, కానీ తెలంగాణ ప్రజలారా నా జీవితం తెరిచిన పుస్తకం అని మోదీ అన్నారు. ఓ లక్ష్యంతో చిన్నతనంలోనే ఇంటిని వదిలి వెళ్లానని, దేశ ప్రజల కోసం జీవించాలన్న స్వప్నంతో ఇఌ విడిచి వెళ్లినట్లు ప్రధాని తెలిపారు. తన జీవితంలో ప్రతి క్షణం కేవలం ప్రజలకే కేటాయించినట్లు చెప్పారు. మీ స్వప్నాలే నా సంకల్పం అవుతుందని ఆయన ప్రజలను ఉద్దేశంచి అన్నారు. మీ పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా మార్చనున్నట్లు చెప్పారు. అందుకే దేశ ప్రజలు తనను స్వంత మనిషిలా చూస్తారని, కుటుంబ వ్యక్తిలా ప్రేమను పంచుతారని, అందుకే 140 కోట్ల మంది దేశ ప్రజలే నా కుటుంబం అని ప్రధాని మోదీ అన్నారు. దేశంలోని ప్రతి పేద తన కుటుంబమే అన్నారు. పిల్లలు, పెద్దలు, అనాథలు అందరూ తనవారే అన్నారు. మేరా భారత్, మేరా పరివార్ అని ప్రధాని మోదీ అన్నారు. దేశమే కుటుంబం అన్న సంకల్పంతో ప్రజల కోసం జీవిస్తున్నానని మోదీ తెలిపారు. దేశం ఇప్పుడు ఒకే స్వరంతో .. మై హూ పరివార్ అని అంటోందన్నారు. నేనే మోదీ కుటుంబం అని అంటోందని ఆయన పేర్కొన్నారు. మై హూ మోదీ పరివార్ అని సభకు వచ్చిన ప్రజలతో మోదీ పలికించారు. తెలంగాణ ప్రజలకు ఓ సందేశం ఇవ్వాలనుకుంటున్నానని, గర్వంతో నిండిన ప్రజలకు చెబుతున్నానని, రామ మందిరంలో బంగారు దర్వాజాలు, ఆ మందిరంలోని స్తంభాల్లో తెలంగాణ పాత్ర ఉందన్నారు. యావత్ తెలంగాణ ప్రజల పట్ల దేశం ధన్యవాదాలు వ్యక్తం చేస్తోందన్నారు. రామ్‌లల్లా ఆశీర్వాదం తెలంగాణ ప్రజలపై ఉందన్నారు.

సమృద్ధి దేశాల సరసన ఇండియాను నిలపనున్నట్లు చెప్పారు. మన తల్లితండ్రులు కష్టాల్లో బ్రతికారని, కానీ మన పిల్లలు అలాంటి పరిస్థితిలో ఉండకుండా చూద్దామన్నారు. తెలంగాణ ప్రజలారా మీ ఆశీర్వాదం కావాలని, అపారమైన ప్రేమ కావాలన్నారు. ఇండియా కూటమి నేతలు అవినీతి, ఆశ్రితపక్షపాతంలో కూరుకుపోయారని, వాళ్లు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఆ కూటమి తమ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసిందని, వాళ్ల కుటుంబ పాలన గురించి ప్రశ్నించడం మొదలుపెట్టిన తర్వాత.. వాళ్లు మోదీకి ఫ్యామిలీ లేదని అంటోందని ఇండియా కూటమిని ఆయన తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి పదేళ్లు అవుతుందన్నారు.

అప్పటి నుంచి తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక నిధులు వెచ్చించిందని తెలిపారు. తెలంగాణ ప్రజల కలను సాకారం చేసేందుకు కేంద్రం సహకరిస్తోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలపడితే రాష్ట్రాలకు లాభం కలుగుతుందన్నారు. దేశంలో జరుగుతున్న అభివద్ధికి ఆదిలాబాద్ కార్యక్రమాలు నిదర్శనమని అన్నారు. నేడు తెలంగాణలో 1800 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి చేసే ఎన్టీపీసీని జాతికి అంకితం చేశానని తెలిపారు. ఎన్టీపీసీ రెండో యూనిట్ 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతోందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం కృషి చేస్తోందని అన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయన్నారు.

## క్యాన్సర్ భారీన ఇస్రో చీఫ్ సోమనాథ్

**టీ మీడియా, మార్చి 4, నెల్లూరు :**



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారినపడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రూపొందించిన 'ఆదిత్య ఎల్ 1 ' ప్రయోగం చేపట్టిన రోజే వ్యాధి నిర్ధరణ అయినట్లు తెలిపారు. ఓ మలయాళం వెబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్లు చెప్పారు. 'చంద్రయాన్-3 ప్రయోగం సమయంలోనే ఆరోగ్య సమస్యలు వచ్చాయని, ఆ సమయంలో దాని గురించి నాకు స్పష్టమైన అవగాహన లేదని అన్నారు. . కానీ, ఆదిత్య-ఎల్1 మిషన్ ప్రయోగించిన తర్వాత చెన్నై వెళ్లి మరిన్ని స్కాన్‌లు చేయించాని తెలిపారు. నా కడుపులో కణితి పెరిగిందని. మరో రెండు, మూడు రోజుల తర్వాత క్యాన్సర్ అని నిర్ధరణ అయ్యిందని చెప్పారు. అది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి' అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులతో పాటు సహోద్యోగులు షాక్‌కు గురయ్యారన్నారు. 'సెప్టెంబర్ 2, 2023న ఆదిత్య ఎల్1 ప్రయోగం చేపట్టిన తర్వాత ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచన మేరకు శస్త్రచికిత్సతోపాటు కీమోథెరపీ కూడా చేయించుకున్నానని చెప్పారు. మొత్తంగా నాలుగు రోజులే ఆసుపత్రిలో ఉన్నానని, ఐదోరోజు నుంచి ఇస్రోలో రోజూవారీ బాధ్యతల్లో నిమగ్నమయ్యాయని అన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ పోరాటం.. 6న నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టీ మీడియా, మార్చి 4, హైదరాబాద్:**



రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి హస్తం పార్టీ అడ్డమైన హామీలు ఇచ్చిందని విమర్శించారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పారని, అయితే అధికారంలోకి రాగానే ఆ పార్టీ నేతలు మాటమార్చారని చెప్పారు. కాంగ్రెస్ నేతలు రెండు నాల్కల ధోరణి అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడానికి నిరసనగా ఈ నెల 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా 7న కలెక్టర్లు, ఆర్డీవోలకు విజ్ఞాపన పత్రాలు ఇస్తామని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో ప్రతి విషయంలో ప్రతి విషయంపై ఆరోపణలు చేశారు. అప్పటి ప్రభుత్వ పథకాలనే ప్రస్తుత సర్కారు కొనసాగిస్తున్నది. ఎల్ఆర్ఎస్ పథకమే దీనికి ఉదాహరణ. నాడు ఎల్ఆర్ఎస్‌పై అప్పటి ఎంపీ, ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోర్టులో కేసు వేశారు. కోమటిరెడ్డి కోర్టు కేసుకు సంఘీభావం తెలుపుతున్నా. నామినల్ ఫీజులతో భూములను రెగ్యులరైజ్ చేయడానికి అప్పుడు అవకాశం ఇచ్చాం. ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దని భట్టి పిలుపునిచ్చారు. ఉచితంగా భూములను రెగ్యులరైజ్ చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అని ఉత్తమ్ అన్నారు. ప్రజల రక్తమాంసాలు పీలుస్తున్నారని సీతక్క ఆనాడు అన్నారు. భట్టి, ఉత్తమ్, సీతక్క ఇప్పుడు సమాధానం చెప్పాలి. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. ఇందులో భాగంగా ఈ నెల 6 రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు బీఆర్ఎస్ పిలుపునిస్తున్నది. హైదరాబాద్‌లో హెచ్ఎండీఏ ఆఫీస్ ముందు ధర్నా చేస్తాం. జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలను కలిసి వినతి పత్రాలు ఇస్తాం. ఈ నెల 7న అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తాం. ఎల్ఆర్ఎస్ కట్టాలని అడుగుతున్న అధికారులను ప్రజలు నిలదీయాలి.' అని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కేంద్ర, రాష్ట్రాల మధ్య ఘర్షణ మంచిది కాదు

- అభివృద్ధికి ఆటంకమే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 4, ఆదిలాబాద్ :**






పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి, ప్రాజెక్టులను జాతికి అంకితం చేసేందుకు ఇక్కడికి వచ్చిన ప్రధాని మోదీకి అఖండ స్వాగతం పలుకుతున్నాన్నారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వాతావరణం మంచిది కాదు.. అభివృద్ధికి ఆటంకమే: రేవంత్‌తెలంగాణ అభివృద్ధికి గత పదేళ్లుగా కేంద్రం సహకరిస్తోందన్నారు..ప్రధాని మోదీ. ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా.. 6 వేల 697 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు..ప్రధాని మోదీ. ఎన్ టి పి సి ప్రాజెక్ట్ సెకండ్ ఫేజ్ విద్యుత్‌ప్లాంట్ జాతికి అంకితం చేశారు. అలాగే ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు ప్రధాని. అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్-బేల-మహారాష్ట్ర రోడ్డు విస్తరణ పనులకు కూడా సభలో భూమిపూజ చేశారు ప్రధాని మోదీ. ప్రధాని సభలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు గవర్నర్ తమిళసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి, ప్రాజెక్టులను జాతికి అంకితం చేసేందుకు ఇక్కడికి వచ్చిన ప్రధాని మోదీకి అఖండ స్వాగతం పలుకుతున్నాన్నారు. విభజన హామీ మేరకు %చీూజ% 4వేల మెగావాట్లు ఉత్పత్తి చేయాల్సి ఉంటే.. గత ప్రభుత్వం ధోరణితో కేవలం 1,600 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి జరుగుతోందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని స్పష్టం చేశారు సీఎం రేవంత్. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి కుంటుపడుతుందన్నారు రేవంత్ రెడ్డి. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలోనే చేయాలని అన్నారు. అలాగే హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో పెట్టుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు రేవంత్ రెడ్డి.రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. 'దేశం 5 ట్రిలియన్ ఆర్థికవ్యవస్థ చేరడంలో హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తుంది. దేశవ్యాప్తంగా మెట్రో నగరాల అభివృద్ధిలో భాగంగా భాగ్యనగరానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మూసీ రివర్ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహకరించాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. అలాగే టెక్స్‌టైల్ రంగంలోనూ భారీగా నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాభివృద్ధి ప్రధాని మోదీ పెద్దన్నలా సహకరించాలని కోరారు.. సీఎం రేవంత్‌రెడ్డి. ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటిని అందించేందుకు తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకరించాలని కోరారు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఈ మేరకు మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలకు నెలకు రూ. 1000 భృతి ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వం

**టీ మీడియా, మార్చి 4, ఢిల్లీ :**



ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన కింద 18 ఏండ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. 1000 భృతి అందచేయనున్నట్టు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి రూ. 76,000 కోట్ల బడ్జెట్‌ను సోమవారం సభలో సమర్పించారు. ఇది అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పదవ బడ్జెట్ కావడం విశేషం. గతంలో విద్యపై వెచ్చించేందుకు ఆదాయం లేకపోవడంతో ఢిల్లీ వాసులు తమ కొడుకులను ప్రైవేట్ స్కూల్స్‌కు, కూతుళ్లను ప్రభుత్వ పాఠశాలలకు పంపేవారని బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ మంత్రి అతిషి తెలిపారు. అయితే ప్రస్తుతం ఢిల్లీలోని ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే బాలికలు ఐఐటీ, నీట్ పరీక్షలను క్లియర్ చేస్తున్నారని చెప్పారు. దీంతో గతంలో డబ్బున్న కుటుంబాల పిల్లలు సంపన్నులుగా, పేదల పిల్లలు పేదవారిగా కొనసాగుతారనే నానుడి మారిన పరిస్థితి నెలకొందన్నారు. 2015 నుంచి కేజ్రీవాల్ ప్రభుత్వం 22,711 నూతన తరగతి గదులను నిర్మించిందని చెప్పారు. విద్యకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ ఏడాది విద్యకు రూ. 16,396 కోట్లు కేటాయించామని తెలిపారు. హనుమంతుడు సంజీవనితో లక్ష్మణుడిని కాపాడిన విధంగా సత్యేందర్ జైన్ ఢిల్లీ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను పునరుద్ధరించారని ఆమె తెలిపారు.

## టెట్, టీఆర్‌టీ షెడ్యూల్ మార్చండి : ఏపి హైకోర్టు

**టీ మీడియా, మార్చి 4, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన టెట్, టీఆర్‌టీ నోటిఫికేషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పరీక్షల షెడ్యూల్ మార్చాలని ఆదేశించింది. పరీక్షల మధ్య 4 వారాల సమయం ఉండాలని, రాత పరీక్ష తర్వాత 'కీ'పై అభ్యంతరాల స్వీకరణకూ సమయం ఇవ్వాలని సూచించింది. 2018లో జరిగిన టెట్, టీఆర్టీ మధ్య తగిన సమయం ఇచ్చారని, ఇప్పుడు మాత్రం హడావిడిగా నిర్వహిస్తున్నట్లుగా ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఏపీ టెట్, టీఆర్‌టీ పరీక్షల మధ్య తగినంత సమయం లేకపోవడంతో కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై ఇవాళ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తోన్న టెట్, టీఆర్టీ పరీక్షల షెడ్యూల్‌ను మార్చాలని హైకోర్టు ఆదేశించింది.

# డెయిరీ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం


- డిప్యూటీ సీఎం భట్టి

**టీ మీడియా, మార్చి 4, హైదరాబాద్ :**



రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో సోమవారం జరిగిన 50వ పాడిపరిశ్రమ సదస్సు-2024ను జ్యోతి ప్రజ్వలన చేసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక నిధులు కేటాయించామన్నారు. పాడి రంగం అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. పాలు ఉన్న చోటే సంపద ఉంటుందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయంలో పాడి ఉత్పత్తి ఒక భాగం అన్నారు. పాలు పొంగించి శుభాలు పొందాలన్నారు. పాలు ఉన్న చోట సంపద ఉంటుందని తెలిపారు. పాడి ఉత్పత్తి తెలంగాణ ప్రజలకు ఒక సంపద లాంటిదని.. తెలంగాణలో పాడి ఉత్పత్తికి ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం డెయిరీ పరిశ్రమ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. స్వయం సహాయక సంఘంలో ఉన్నమహిళలకు పాడి ఉత్పత్తిలో భాగస్వామ్యం చేయడానికి ఆ రి ్ధ క ే ం గ ా ప్రోత్సాహిస్తున్నామన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి నేతృత్వంలో దేశంలో హరిత, శ్వేత విప్లవానికి పునాదులు వేశారని గుర్తు చేశారు. వ్యవసాయం, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ఈ వార్షిక బడ్జెట్లో పెద్దపీట వేశామని గుర్తు చేశారు.. రీజినల్ రింగ్ రోడ్ %--% ఔటర్ రింగ్ రోడ్డు మధ్యన డెయిరీ ఇండస్ట్రీ క్లస్టర్స్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

## ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేస్తాం..



- పెనుకొండ సభలో చంద్రబాబు

**టీ మీడియా, మార్చి 4, సత్యసాయిజిల్లా:**

పెనుకొండలో తెలుగుదేశంపార్టీ నిర్వహించిన రా కదలిరా..రా బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. వేలాది మంది పార్టీ కార్యకర్తలు చంద్రబాబుకు స్వాగతం పలికారు. కియా పరిశ్రమకు అతీ సమీపంలో ఈ సభా వేదిక ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చంద్రబాబు తలపెట్టిన రా కదలిరా సభలో ఇదే చివరి సభ కావడంతో తెలుగు తమ్ముళ్లు పెద్దసంఖ్యలో జనసమీకరణ చేశారు. ఈ సభతో టీడీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపాయి. పార్టీ జెండాలతో పెనుగొండ పసుపు మయమైంది.వచ్చే ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ఈ ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి పెద్దయెత్తున అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. జగన్ స్కీమ్‌లన్నీ%్రా% స్కామ్‌ల కోసమేనని విమర్శించారు. జగన్ సిద్ధం..సిద్ధమని అంటున్నారు%్రా% ఓడిపోవడానికి సిద్ధమేనా? అని ప్రశ్నించారు చంద్రబాబునాయుడు. అటు టీడీపీ ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ సైతం సీఎం జగన్ తీరుపై ఫైరయ్యారు.సిద్ధమంటున్న జగన్ తాము అడిగే ప్రశ్నలకు సిద్ధమేనా అంటు ప్రశ్నించారు బాలయ్య. మొత్తానికి టీడీపీ తలపెట్టిన రా..కదలిరా సభలతో పార్టీలో ఫుల్ జోష్ వచ్చింది. దాంతో త్వరలో ప్రజాగళం పేరిట మలివిడత ఎన్నికల ప్రచారానికి చంద్రబాబు శ్రీకారం చుట్టబోతున్నారు.

# ఈడీ విచారణకు హాజరవుతా : కేజ్రీవాల్

**టీ మీడియా, మార్చి 4, న్యూఢిల్లీ:**



లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ జారీ చేస్తున్న సమన్లను గత కొంతకాలంగా తిరస్కరిస్తూ వస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎట్టకేలకు విచారణకు హాజరయ్యేందుకు ఒప్పుకున్నారు. ఈ కేసులో ఈడీ గత నాలుగు నెలలుగా కేజ్రీకి నోటీసులు ఇస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికి ఏడు సార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన ఒక్కసారి కూడా ఈడీ ముందు విచారణకు హాజరుకాలేదు. ఈడీ నోటీసులు చట్ట విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఇలా తరచూ నోటీసులు ఇస్తోందంటూ కేజ్రీవాల్ కొట్టిపారేస్తున్నారు. ఈ క్రమంలో పలు కారణాలు చూపి ఈడీ విచారణకు గైర్హాజరవుతూ వస్తున్నారు. అయితే, ఫిబ్రవరి 27న కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు ఎనిమిదో సారి కూడా సమన్లు పంపారు. మార్చి 4వ తేదీన విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే, ఈ సారి కూడా విచారణకు హాజరుకాలేనని కేజ్రీ ప్రకటించారు. అయితే, మార్చి 12 తర్వాతే తాను దర్యాప్తు సంస్థ ఎదుట హాజరవుతానని తెలిపినట్లు తెలిసింది. ఈ మేరకు తాజా సమన్లకు ఇచ్చిన సమాధానంలో సీఎం పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దర్యాప్తు సంస్థ సమన్లు చట్ట విరుద్ధమని ఆరోపించిన కేజ్రీవాల్.. వారి ప్రశ్నలకు జవాబు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నట్లు తెలిపారు. మార్చి 12 తర్వాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరవుతానని సీఎం స్పష్టం చేసినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి.

## టీడీపీ నేతల ఇళ్లపై పోలీసులను ఉసిగొల్పారు

- **నారా లోకేష్**



**టీ మీడియా, మార్చి 4, అమరావతి :**

నెల్లూరు జిల్లా టీడీపీ నేతల ఇళ్లపై పోలీసుల దాడుల పట్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయమని తేలిపోవడంతో సీఎం జగన్ ముసుగు తీసేశారని, ఫ్యాక్షనిస్టు పోకడలతో బరితెగిస్తున్నారని మండిపడ్డారు. జగన్ నియంతృత్వ పోకడలను భరించలేక ఇటీవల నెల్లూరు జిల్లా సీనియర్ నేతలు టీడీపీలోకి వస్తున్నారని, ఈ పరిణామాలను జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. అందుకే టీడీపీ నేతల ఇళ్లపై పోలీసులను ఉసిగొల్పారని అన్నారు. విజితారెడ్డి, పట్టాభిరామిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఫైనాన్షియర్ గురుబ్రహ్మంల ఇళ్లకు పోలీసులను పంపి భయానక వాతావరణం సృష్టించారని లోకేష్ ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకోవాలని, రాష్ట్రానికి ఈసీ పరిశీలకుడిని పంపాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే కేంద్ర బలగాలను రంగంలోకి దించాలని పేర్కొన్నారు.

# ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**

,వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కేంద్రానికి సమీపంలో 44వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం చెందగా మరో ఏడు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందుకు సంబంధించిన వివరాలు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా బసవన్న కుంట గ్రామానికి చెందిన ఆలీ కుటుంబ సభ్యులు మొత్తం 12 మంది కెఎ 34 పి 7323 గల ఏర్టిగా కార్ వాహనంలో హైదరాబాద్ కు బయలుదేరారు. మార్గమధ్యంలో అందాజ తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో కొత్తకోట బై పాస్ సమీపంలో టెక్కలి దర్గా వద్ద డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి చెట్టుకు గుద్దుకొనగా అందులో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినారు, మిగతావారు గాయపడ్డారు. ఈ సంఘటనలో ఫాతిమా బి 85 సంవత్సరాల అబ్దుల్ రహమాన్ 65 సంవత్సరాలు బస్రా రెండు సంవత్సరాలు మర్యాబి ఐదు సంవత్సరాలు వసిత రఫిల్ 7 నెలల పాప అక్కడికక్కడే మృతి చెందారు. కాగా షాజహాన్ బేగం, అబిబ్ హసన్, హుస్సేన్ అని,



ఖురిమున్నిస, షఫీ వాహనం నడుపుతున్న ఆలీ కి తీవ్రగాయాలు కాగా మరొకరు ప్రమాదం నుండి బయటపడ్డారు సమాచారం అందుకున్న కొత్తకోట పోలీస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితులు విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు పెళ్లిచూపులు సోమవారం హైదరాబాదులో జరగవలసి ఉండటంతో వారు తమ యొక్క వాహనంలో బయలుదేరి మార్గమధ్యంలో ప్రమాదానికి గురయ్యారు. ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్ని కోణాలలో ప్రమాద సంఘటనకు గల కారణాలను సంఘట స్థలానికి వెళ్లి డిఎస్పి సీఐలతో కలిసి విచారించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్న డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఇప్పటికే పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు . భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## ప్రతిభా ఉంటే అవకాశం మీదే..

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**




ఆత్మకూర్ మండలంలో ప్రాణభయం -2 వెబ్ సిరీస్ లో నటించడానికి నటీనటులు కొత్తవారు కావలెను అని డాన్స్ మాస్టర్ బాలు తెలిపారు. బాలు ఆర్ట్స్ యూట్యూబ్ ఛానల్ వెబ్ సిరీస్ ఆడిషన్స్ ప్రారంభం అయ్యాయి అర్హత గల 16 సంవత్సరాల నుండి 45సంవత్సరాల యువతీ యువకులు నటించడానికి ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోగలరు. సంప్రదించవలసిన అడ్రస్ స్వామి వివేకానంద చౌరస్తా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన ఆత్మకూర్.

## ఏదైనా ఒక్కటి ఇవ్వండి.. కాంగ్రెస్‌కు సీపీఐ రిక్వెస్ట్

**టీ మీడియా, మార్చి 4, హైదరాబాద్ :**

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వాతావరణం నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. పొత్తులో భాగంగా ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని కోరుతుంది సీపీఐ. ఈమేరకు తెలంగాణలో 5 ఎంపీ స్థానాలు ప్రతిపాదించింది సీపీఐ. ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి ఎంపీ సీట్లలో ఏదో ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌కి విజ్ఞప్తి చేశారు తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ప్రతిపాధించిన 5 ఎంపీ స్థానాల్లో ఒక్కటైన ఇస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు కూనంనేని. ఖమ్మంలో పార్లమెంటరీ నియోజక వర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన స్థానాలతో పోలిస్తే ఈ ఐదు ఎంపీ సీట్ల పరిధిలో బలంగా ఉన్నామని సీపీఐ చెప్తోంది. కాంగ్రెస్ సహకరించి ఒక సీటు కేటాయిస్తే.. గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది సీపీఐ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పెట్టుకుని ఒక సీటు కేటాయించినట్టే.. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లోనూ ఒక సీటు కేటాయించాలని కోరుతోంది సీపీఐ. ఒక్క సీటైనా ఇచ్చేలా ఒప్పిస్తామని చెప్తున్నారు కూనంనేని. కమ్యూనిస్టులు



ఉంటేనే ఇండియా కూటమికి స్ట్రెంత్ అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానామైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమీలో భాగంగా తమిళనాడులో సీపీఐకి డీఎంకే రెండు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ రోజురోజుకి తగ్గిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్లేస్‌ను బీజేపీ భర్తీ చేసేందుకు చేస్తున్న ప్లాన్స్‌ని కాంగ్రెస్ తిప్పికొట్టాలని చెప్పారు. సీపీఐ పొత్తుతో కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని కూనంనేని సాంబశివరావు చెప్పారు.

## నిస్వార్థ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో రక్తదానం

- **నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్**

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**



నిస్వార్థ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో చిన్నంబావి లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. రానున్న వేసవి కాలంలో రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. రక్త దాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని వీరిని ఆదర్శంగా తీసుకొని యువతీ.యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చెయ్యాలని నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శివ శంకర్, బాదం నరేష్, మసూమ్, సుమంత్,చాంద్ పాషా, అబ్దుల్,హాజి, మోహిన్ పాషా, రక్తనిది కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## జేపీ నడ్డా రాజీనామా..



**టీ మీడియా, మార్చి 4, హైదరాబాద్ :**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నడ్డా రాజీనామాను రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు. జేపీ నడ్డా హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నడ్డా 2014 నుంచి 2019 వరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. 2020 జనవరి 20న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్ తో దేశంలోని 57 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుండగా, వారిలో జేపీ నడ్డా కూడా ఉన్నారు. ఈ టర్మ్ ముగిసినప్పటికీ, నడ్డా మరోసారి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయన గుజరాత్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుజరాత్ నుంచి నడ్డాతో పాటు గోవింద్ భాయ్ దోలాకియా, జస్వంత్ సింగ్ పర్మార్, మయాంక్ నాయక్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో, నడ్డా మళ్లీ రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు.



## లంచం కేసుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు రక్షణ ఇవ్వలేం

- **సుప్రీంకోర్టు**

**టీ మీడియా, మార్చి 4, న్యూఢిల్లీ:**

ఒకవేళ లంచం తీసుకున్నట్లు ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తే, అప్పుడు వాళ్లను విచారించవచ్చు అని సుప్రీంకోర్టు తెలిపింది. ఆర్టికల్ 105, 194ను సాకుగా చూపి వాళ్లు విచారణ నుంచి తప్పించుకోవడం కుదరదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ఆ బెంచ్‌లో జస్టిస్ ఏఎస్ బొప్పన్న, ఎంఎం సుంద్రేశ్, పీఎస్ నరసింహ, జేబీ పర్దివాలా, పీవీ సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రా ఉన్నారు. పార్లమెంట్‌లో సభ్యులు ఏదైనా మాట్లాడినా లేక ఓటు వేసినా.. అలాంటి కేసుల్లో ఆర్టికల్ 105(2) ప్రకారం ఎంపీలకు పూర్తి రక్షణ ఉంటుంది. ఆ ఆర్టికల్ ప్రకారం వాళ్లను విచారించడం కుదరదు. అలాగే ఎమ్మెల్యేలకు ఆర్టికల్ 194(2) రక్షణ కల్పిస్తుంది. గతంలో పీవీ నర్సింహారావు కేసులో జరిగిన విచారణను విశ్లేషించామని, ఆ తీర్పుతో తాము ఏకీభవించడం లేదని, ఆ తీర్పును కొట్టివేస్తున్నామని, ఎంపీలకు విచారణ విషయంలో ఇమ్యూనిటీ ఇవ్వడం లేదని, నర్సింహారావు కేసులో ఇచ్చిన తీర్పు వల్ల ప్రమాదం ఉందని ఇవాళ సుప్రీం బెంచ్ అభిప్రాయపడింది. ఆర్టికల్స్ 105(2), 194(2) ప్రకారం ఎంపీలు, ఎమ్మెల్యేలకు రక్షణ కల్పిస్తే , అప్పుడు అది యావత్ సభా వ్యవహారాలకు సంబంధం ఉన్నట్లు అవుతుందని కోర్టు తెలిపింది. పార్లమెంటరీ హక్కుల ద్వారా అవినీతిపరుల్ని రక్షించడం సరైన విధానం కాదు అని కోర్టు చెప్పింది. లంచం దేని గురించి ఇచ్చారన్నది కాదు, లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని కోర్టు తెలిపింది.

## శివదీక్ష స్వాములకు మజ్జిగ పంపిణీ

- **శివ దీక్ష సేవా బృందం సభ్యులు**

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**



41 మండల కాలం శివదీక్ష పూర్తి చేసుకుని జ్యోతిర్ముడితో పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన శివదీక్ష పాదయాత్ర స్వాములకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నందిమల్ల చంద్రమౌళి త్రినాథ్ సారధ్యంలో శివదీక్ష సేవా బృందం ఆధ్వర్యంలో పాదయాత్ర స్వాములు ఉమామహేశ్వరం గుట్ట ఎక్కి మున్నూరు దగ్గర దిగి ఇక్కడి నుంచి రోడ్డు దాటి నల్ల మల్ల ఫారెస్ట్ లోకి బయలుదేరుతారు. అక్కడ దాదాపుగా ఆరు పర్వతాలు ఎక్కి ఆరు పర్వతాలుదిగాలి దాదాపుగా 25 కిలోమీటర్లు నడక అక్కడ చిన్న జలపాతం ఉంటుంది అర్ధ లింగేశ్వర స్వామి అక్కడ తప్ప శివదీక్ష స్వాములకు ఎలాంటి జలగాని మంచినీరు గాని ఉండదు అలాంటి దారిలో శివదీక్ష సేవ బృందం వనపర్తి సభ్యులు మంచినీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో వనపర్తి నుంచి డ్రైవర్ అంజి, నంద్యాల చంద్ర శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలను తప్పుపట్టిన సుప్రీంకోర్టు

**టీ మీడియా, మార్చి 4, న్యూఢిల్లీ:**



సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం ఉదయనిధి పిటీషన్‌ను విచారించింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి మళ్లీ కోర్టును ఎలా ఆశ్రయిస్తున్నారని సుప్రీం బెంచ్ తీవ్రంగా ప్రశ్నించింది. మీరు మాట్లాడే మాటల పర్యవసానాలు ఎలా ఉంటాయో మీకు తెలిసి ఉండాలని కోర్టు తెలిపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం మీరు మీకు హక్కును దుర్వినియోగం చేశారని, ఆర్టికల్ 25 ప్రకారం కూడా దుర్వినియోగం చేశారని, కానీ ఇప్పుడు ఆర్టికల్ 32 ప్రకారం మీరు సుప్రీంలో పిల్ దాఖలు చేశారని, మీరు మాట్లాడిన మాటల పర్యవసానాలు ఎలా ఉంటాయో మీకు తెలుసా, మీరేమీ సాధారణ వ్యక్తి కాదు అని, మీరు మంత్రి అని, మాటల పర్యవసానాలు తెలిసి ఉండాలని సుప్రీం బెంచ్ తెలిపింది. ఈ కేసును మార్చి 15వ తేదీకి వాయిదా వేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో సనాతనం ధర్మంపై స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సామాజిక న్యాయం, సమానత్వానికి సనాతన ధర్మం వ్యతిరేకం అన్నారు. దాన్ని నిర్మూలించాలన్నారు. ఆ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు సీరియస్ అయ్యారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చారాయన.

## రామగుండంలో బిఆర్ఎస్ కు భారీ షాక్

**టి మీడియా,మార్చి 4, గోదావరిఖని :**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మేయర్,18 మంది బీ(టి)ఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు గాంధీభవన్ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ దీపా దాస్ మున్షి, ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి దీపాదాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ సమావేశం

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**



రాబోయే పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు సమావేశంలో తెలిపారు. బిఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలు నమ్మకద్రోహాలు ప్రజలు నమ్మబోరని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర అప్పుల ఊబిలో చేసిన ప్రభుత్వం ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎదిరించాలని చూస్తుంది కానీ ప్రజలను ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుస్తుందని ఆ కడుపు మంటతో ఏం చేస్తున్నారో వాళ్ళకే తెలుస్తలేదని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు పని చేస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి రహమతుల్లా, రాయచూర్ పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, నియోజకవర్గం ఇంచార్జి తులసిరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, అజ్మతుల్లా, గడ్డం శీను, గంగాధర్ ,అబ్దుల్లా చాపత శీను, గాండ్ల రఘు, రఘు గౌడ్ , ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**

హామీలను అమలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టి దశలో మరో నాలుగు గ్యారెంటీలు అమలు చేయగా మరొక దానిని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. అని మండల్ కాంగ్రెస్ నాయకులు ఎండి రహమతుల్లా తెలిపారు. అర్హులైన పేదలకు ఈనెల 11న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థలంతో పాటు ఐదు లక్షలు స్థలమున్నవారికి ఐదు లక్షలు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయచూరు పరమేష్. నల్గొండ శ్రీనివాసులు. నియోజకవర్గ ఇన్చార్జ్ తులసి రాజ్ యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్. గడ్డం శీను. రామ లక్ష్మారెడ్డి .ఎస్టిడి శీను. జబ్బార్. అజ్మతుల్లా. చాపత్త శీను. గాండ్ల రఘు. వంశీ. రఘు గౌడ్. తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఐఏ చేతికి రామేశ్వరం కేఫ్‌లో పేలుడు కేసు

**టీ మీడియా, మార్చి 4, బెంగళూరు :**




దేశవ్యాప్తంగా సంచలనం రేపిన బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్ లో పేలుడు ఘటనపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ కు అప్పగించింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర నిర్ణయంతో పేలుడు ఘటనపై ఎన్ఐఏ తాజాగా కేసు నమోదు చేసింది. కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రెస్టారెంట్ రామేశ్వరం కేఫ్లో శుక్రవారం బాంబ్ బ్లాస్ట్ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుడులో మొత్తం 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో మాస్క్, క్యాప్ ధరించిన ఓ వ్యక్తి బస్సులో ప్రయాణించి కేఫ్‌కు వచ్చినట్లు గుర్తించారు. రవ్వ ఇడ్లీని ఆర్డర్ చేసుకొని ఒక దగ్గర కూర్చుని.. పేలుడుకు ముందు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యింది. అతడు తన వెంట తెచ్చుకున్న బ్యాగ్‌లోని బాంబుకు టైమర్ సెట్ చేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే పలువురిని పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ప్రధాన నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

## శివాలయం స్థలం, విఠల్ రెడ్డి వెంకటేశం గుప్తా విగ్రహాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ అనుమతులు కోరిన జిన్నారం గ్రామ పెద్దలు, ప్రజలు

**టీ మీడియా, మార్చి 4, జన్నారం :**



జన్నారం మండలం జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోనీ తాంబేలు గుట్ట పైన నూతనంగా నిర్మాణిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ జీవనజ్యోతి శివాలయానికి 5 ఎకరాల స్థలం కేటాయించమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరిన జిన్నారం గ్రామ పెద్దలు ప్రజలు. అలాగే జిన్నారం గ్రామ అభివృద్ధికి మండల అభివృద్ధికి అహర్నిశలు తమ సేవలను అందించిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే దివంగత శ్రీ చిలుముల విట్టల్ రెడ్డి, జిన్నారం మండల మొట్టమొదటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దివంగత శ్రీ పడకంటి వెంకటేశం గుప్తా విగ్రహాల ఏర్పాటును జిన్నారం ఎమ్మార్వో కార్యక్రమం కాంపౌండ్ వాల్ ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయుటకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని అనుమతి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.భోజి రెడ్డి, వి .రాజిరెడ్డి జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, యం. నరసింహారెడ్డి, జి.రంగారెడ్డి, బి.మహేందర్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణకు తక్షణమే ఆమోదించాలి

- **అమెరికా ఉపాధ్యక్షురాలు**

**టీ మీడియా, మార్చి 4, వాషింగ్టన్ :**




గాజాలో ప్రతిపాదిత ఆరువారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని తక్షణమే ఆమోదించాలని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పిలుపునిచ్చారు. అదే సమయంలో గాజాలోకి తగిన సాయాన్ని అనుమతించకపోవడంపై ఇజ్రాయిల్‌పై మండిపడ్డారు. అలబామాలోని సెల్మాలో హారిస్ ప్రసంగించారు. గాజాలో పెరుగుతున్న సంక్షోభం దృష్ట్యా .. కనీసం ఆరువారాల పాటు తక్షణ కాల్పుల విరమణ ఉండాలని, ప్రతిపాదనను వెంటనే ఆమోదించాలని అన్నారు. ఇజ్రాయిల్ కొత్త సరిహద్దు క్రాసింగ్‌ను తెరవాలని, మానవతా సాయం పంపిణీపై ఆంక్షలు విధించకూడదని అన్నారు. కమలా హారిస్ ఇజ్రాయిల్ యుద్ధ క్యాబినెట్‌లో సెంట్రల్ సభ్యుడైన బెన్నీ గాండ్జ్‌తో వాషింగ్టన్‌లో మార్చి 4న భేటీ కానున్నట్లు వైట్‌హౌస్ అధికారి ఒకరు తెలిపారు. గాజాలో కరువు పరిస్థితులను అడ్డుకునేందుకు గాజాలో సాయాన్ని పెంచడం అత్యవసరమని అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. గాజా ప్రజలకు అత్యవసరంగా మరింత ఆహారం, నీరు , ఇతర సాయం అవసరం. దీంతో హెలికాప్టర్‌తో సహా అందుబాటులో ఉన్న ప్రతి ఛానెల్స్‌లో సాయం అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం

**టీ మీడియా, మార్చి 4, మంగళగిరి: (గుంటూరు జిల్లా) :**



అక్రమంగా రవాణా అవుతున్న రేషన్ బియ్యాన్ని సోమవారం గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ టోల్‌గేట్ వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహశీల్దార్ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం.. నూజివీడు నుండి నెల్లూరు జిల్లాకు రేషన్ బియ్యం రవాణా అవుతున్నట్లు సమాచారం అందుకున్న విజిలెన్స్, సివిల్ సప్లయీస్, రెవెన్యూ అధికారులు టోల్‌గేట్ వద్ద నిఘా ఉంచారు. బియ్యాన్ని లారీలో తరలిస్తుండగా తనిఖీలు చేసి పట్టుకున్నారు. 620 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.11.78 లక్షలు ఉంటుందని అంచనా. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ రవాణా వెనుక ఎవరున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నారు. తనిఖీల్లో విజిలెన్స్ సిఐ ఎ శ్రీహరి, విఆర్ఓ రామారావు పాల్గన్నారు.




## మంగంపేట్ హైస్కూల్ 2010, 2011 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన

**టీ మీడియా, మార్చి 4, జిన్నారం :**

జిన్నారం మండలం మంగంపేట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పలుగు పోచమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఘనంగా జరుపుకోవడం జరిగింది. తమ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందర్నీ విద్యార్థులు ఘన సన్మానం చేసి విద్యార్థులు తమ స్కూల్ పూర్వ విషయాలను జ్ఞాపకాలు చేసుకుంటూ ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు తమ విలువైన సూచనలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

# 4 ఎంపీ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులు ఫిక్స్..

- పేర్లు ప్రకటించిన కేసీఆర్

**టీ మీడియా, మార్చి 4, హైదరాబాద్ :**
పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ సమీపిస్తుండటంతో తెలంగాణలోని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తులు చేస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ బీజేపీ తొలి జాబితాగా తమ అభ్యర్థులను ప్రకటించగా.. తాజగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ నలుగురి లోక్ సభ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కరీంనగర్ %--% బి వినోద్ కుమార్, పెద్దపల్లి %--% కొప్పుల ఈశ్వర్, ఖమ్మం %--% నామ నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ %--% మాలోత్ కవిత పార్లమెంట్ బరిలో నిలుస్తున్నారు. తెలంగాణలో మొత్తం 17 లోక్ సభ నియోజకవర్గాలున్నాయి. అయితే వీటిలో బీఆర్ఎస్ పార్టీ కేవలం 4 స్థానాలకే అభ్యర్థులను ఖరారు చేసింది. ఇంకా 13 లోక్ సభ అభ్యర్థుల పేర్లను ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రెండో జాబితాలో ఎవరెవరికి చోటు దక్కుతందనే అంశంపై తెలంగాణ రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.రెండురోజులుగా ఆయా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో చర్చించి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. సెలెక్ట్ అయిన నలుగురు అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అయితే మాజీ ముఖ్యమంత్రి



కె.చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఈ నెల 12న ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభతో కరీంనగర్ నుండి లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుంది. చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి శ్రీకారం చుట్టిన తర్వాత తన తొలి భారీ బహిరంగ సభను ఇక్కడే నిర్వహించడంతో కరీంనగర్ కు సెంటిమెంట్ ఉంది.ఆదివారం తెలంగాణ భవన్ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కరీంనగర్, పెద్దపల్లి నియోజకవర్గాల పార్టీ నేతలతో చంద్రశేఖర్ రావు తొలి వ్యూహాత్మక సమావేశం నిర్వహించారు.

కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం నీరు, విద్యుత్ వంటి కనీస అవసరాలను తీర్చడంలో విఫలమైందని, రైతులు వీధుల్లోకి వచ్చి నిరసన తెలపాల్సి వచ్చిందని, లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజారిటీ స్థానాలను గెలుచుకుంటుందని ఆయన పార్టీ క్యాడర్ కు తెలియజేసినట్లు తెలిసింది. బీఆర్ఎస్ పాలనను విమర్శించి లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకాన్ని (ఎల్ఆర్ఎస్) ఉచితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఆ హామీని నెరవేర్చడంలో విఫలమైందని ఆయన అన్నారు.

## చిన్నారెడ్డి కి ఘన సన్మానం



**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డిని ఆయన నివాసంలోమర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ ఎన్నారై సెల్ కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి .

## నూతన ప్రభుత్వం స్కూల్ విద్యావ్యవస్థ పున నిర్మాణం చేపట్టాలి

- దయానంద్ ముదిరాజ్



**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం స్కూల్ విద్యావ్యవస్థ పునః నిర్మాణం చెప్పటాలి మూసి వేసిన పాఠశాలను పునః ప్రారంభించేల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. డియస్సి నోటిఫికేషన్ లో వ్యాయామ విద్య పోస్ట్ 182 పోస్ట్ లను విడుదల చేసి మెగా డి. యస్.సి అనడం సరికాదు. రాష్ట్ర వ్యాప్తంగా 4000 వేల పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాల లు, మోడల్ స్కూల్స్ విధంగా వివిధ పాఠశాలలు ఉన్నావి వీటన్ని%శీ%టిలో వ్యాయామ ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని ప్రాథమిక పాఠశాలలో నుంచి విద్యార్థులను శారీరకంగా మానసికగా దృడంగా తయారు చేసే భాధ్యత ఉందని ఇప్పుటి కే చాలా మంది నిరుద్యోగులు ఎం.పీ.ఈడి, బీ పీఈడి, యూజిడి పీఈడి లను పూర్తి చేసి నూతన ప్రభుత్వం లో పోస్ట్ లు వస్తాయానే ఆశతో పోస్ట్ ల సంఖ్య పె%శీ%చుతారని నూతన ప్రభుత్వం లో కొత్త మార్పును కోరుకున్నారని యూనివర్సిటీ లకు ప్రత్యేక నిధులు కేటాయి%శీ%చాలి అలాగే పెండింగ్ లో ఉన్న ఫీజు మరియు స్కాలర్ షిప్ బకాయిలు చెల్లించాలి. ప్రజలిచిన విజయం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు.



## భక్తులతో కిక్కిరిసిన మహానంది క్షేత్రం

**టీ మీడియా, మార్చి 4, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో వేలాదిమంది భక్తులతో కిక్కిరిసిపోయింది. సోమవారం క్షేత్ర పరిసరాలు భక్త జనసంద్రంతో నిండిపోయింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజామున నుండే భక్తులు కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది.క్షేత్ర పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడింది.



## ఒరిగిన విద్యుత్ స్తంభం.. తప్పిన ప్రమాదం

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో 33 వ వార్డులో ఇనుప విద్యుత్ స్తంభ స్తంభం పూర్తిగా కిందికి ఒరిగింది. వెంటనే ప్రజలు 33వ మాజీ కౌన్సిలర్ తిరుమల్ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారులు ఇనుప స్తంభాన్ని తొలగించి సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని తిరుమల్ కోరారు. ప్రమాదం తప్పినందున ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలిసిన వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, గులాం ఖాదర్ ఖాన్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అయ్యలూరి రఘునాథం, కడెం శేఖర్ పర్యవేక్షించారు.



## నంద్యాలకు బయలుదేరిన మహానందీశ్వరుని ఉత్సవ మూర్తులు

**టీ మీడియా, మార్చి 4, మహానంది:**
ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సూచికంగా కామేశ్వరీ దేవి సమేత మహానందీశ్వరుని ఉత్సవ మూర్తులు మహానంది నుండి నంద్యాల కు బయలుదేరి వెళ్లాయి. వేద మంత్రో చరణాలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్సవ పల్లకిలో నంద్యాల కు బయలుదేరి వెళ్లాయి. నంద్యాలలోని బ్రహ్మ నందీశ్వర ఆలయంలో వెలసిన బ్రహ్మనందీశ్వర స్వామిని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే స్వామి అమ్మవారి కళ్యాణానికి పెళ్లి పెద్దగా ఆహ్వానించడానికి వెళ్లాయి. తిరిగి మంగళవారం సాయంత్రానికి బ్రహ్మనందీశ్వర స్వామితో సహా మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులు, సుగాలి మిట్ట బొల్లవరం, తమ్మడపల్లె, బుక్కాపురం, అల్లినగరం, శ్రీ నగరం గ్రామాల మీదుగా మహానంది క్షేత్రానికి చేరుకోనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ లు మధు, వెంకటేశ్వర్లు,వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారం బట్, మార్కెట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం

- సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా, మార్చి 4, ఆదిలాబాద్:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణ వాతావరణానికి వెళ్లబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. ఆదిలాబాద్‌లో 800 మెగావాట్ల ఎన్టీపీసీ రెండో విద్యుత్ కేంద్రాన్ని ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. అదేవిధంగా రూ.7వేల కోట్ల విలువైలన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని రాకను 4 కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారు. ఎన్టీపీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది. కానీ 1600 మెగావాట్లకు పరిమితిమైందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహకరించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు, మూసీ నది అభివృద్ధికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్టీపీసీ రెండో యూనిట్ ప్రారంభించామని చెప్పారు. దీంతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని వెల్లడించారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం

- ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి

**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**
జర్నలిస్టు ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యత తో పోరాడి సాధించుకుందామని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలో ని జడ్పీ సమావేశ మందిరంలో వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ సమావేశం గంధం భక్త రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. విలేకర్లను విడదీసి పాలిస్తున్న జర్నలిస్టు యూనియన్ల నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. కొంత మంది జర్నలిస్టులు యూనియన్లను అడ్డుపెట్టుకుని తోటి విలేకర్లకు తీరని అన్యాయం చేశారని తెలిపారు. వనపర్తి ప్రెస్ క్లబ్ ను విచ్ఛిన్నం చేయుటకు కుట్రలు చేస్తున్నారని, దాన్ని మనం తిప్పికొడుదామన్నారు. ఆయన గుర్తు చేశారు. వారి కుట్రలను తిప్పి కొడుదామన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాల విషయంలో అప్పటి జర్నలిస్టు యూనియన్ నాయకులు మోసం చేశారని ఆయన చెప్పారు. గతంలో రెండు, మూడు సార్లు ప్లాట్లు పొందిన వారే మళ్ళీ ప్లాట్లు తీసుకుని అర్హులైన జర్నలిస్టులకు, న్యాయంగా దక్కాల్సిన వారికి అన్యాయం చేశారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకే కాకుండా రిటైర్డ్ ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు ప్లాట్లు కేటాయించడం శోచనీయ మన్నారు. గత పాలకులను అడ్డుపెట్టుకుని జర్నలిస్ట్ మోసాలకు పాల్పడ్డారని ఆయన చెప్పారు. మళ్లీ ఇప్పుడు ప్రెస్ క్లబ్ ముసుగులో జర్నలిస్టు లను మోసం చేయుటకు పాత జర్నలిస్ట్ యూనియన్ వారు ప్రయత్నిస్తున్నారని, వారి తీపి మాటలు నమ్మి మరో సారి మోస పోవద్దన్నారు. ప్లాట్లు రాని జర్నలిస్టు లు ఐక్యత తో ఉండి ప్లాట్లు సాధించుకోవాలన్నారు. ప్రెస్ క్లబ్ సారథ్యంలో అందరం ప్లాట్లు సాధించుకుందామన్నారు. అంతకు ముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు స్వామి, పవన్ లను శాలువా, బోకెలతో సన్మానించారు. ఈ సమావేశంలో సీనియర్ రిపోర్టర్స్ దశరథం, పూరి సురేష్, లింగం గౌడ్, రామకృష్ణారెడ్డి, రవి శంకర్ గౌడ్, సంతోష్, రిపోర్టర్స్ హుస్సేన్, శేఖర్, రవి ప్రసాద్, ఆంజనేయులు యాదవ్, సాయిరాం, కృష్ణయ్య, నరసింహ రాజు, విష్ణు, శ్రీనాథ్, గంధం రవికుమార్, ప్రవీణ్,బండి రాజు, అశోక్ గౌడ్, ఆంజనేయులు, కృష్ణ , ఖలీల్, అరుణ్ కుమార్, మనోహర్, స్వామి, బాలు, లక్ష్మీనారాయణ, పర్వతాలు, అశోక్, బాలకృష్ణ, కుర్మయ్య, అలీ, జియ, రమేష్, ఎం. కృష్ణ, వేణుగోపాల్, మన్నెం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన

బిజెపి నాయకులు



**టీ మీడియా, మార్చి 4, వనపర్తి బ్యూరో :**
బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కు సంబంధం లేకుండా పీఎం విశ్వకర్మ యోజనను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులు చేతి వృత్తులు, కులవృత్తులు పైన ఆధారపడిన ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 2023 లో ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా 18 రకాల చేతివృత్తుల వారికి ప్రభుత్వ నోడల్ ఏజెన్సీల ద్వారా దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తుదారుల కులవృత్తులు, చేతివృత్తులను పరిశీలించి వారందరికీ వారం రోజుల నూతన నైపుణ్య శిక్షణతో పాటు కులవృత్తి, చేతివృత్తుల పరికరాలు (టూల్ కిట్లను) అందించి బ్యాంకుల ద్వారా ఏ విధమైన గ్యారెంటీ లేకుండా మూడు లక్షల రుణాన్ని అందించే పీఎం విశ్వకర్మ యోజనను ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కు సంబంధం లేకుండా వెంటనే ప్రారంభించాలని జిల్లావ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న లక్షల మంది చేతి వృత్తుదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి%ం% మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పి. విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, పట్టణ పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాయన్నసాగర్, సీనియర్ నాయకులు కేశవ్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ఆ జీవోతో ఆడబిడ్డల నోట్లో మట్టి కొట్టారు

- కాంగ్రెస్ సర్కార్‌పై కవిత ఫైర్

**టీ మీడియా, మార్చి 4, హైదరాబాద్ :**
కాంగ్రెస్ ప్రభుత్వం జీవో3 తో ఆడబిడ్డల నోట్లో మట్టి కొడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడతూ.. ఆ జీవోతో మహిళలు ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయన్నారు. నిన్న ఇచ్చిన గురుకుల పోస్టుల్లో కేవలం 77 మాత్రమే వచ్చాయని.. 6వేల ఉద్యోగాల్లో మహిళలకు ఇచ్చింది కేవలం 70 మాత్రమే అని అన్నారు. మహిళలకు అన్యాయం చేసే జీవో3 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 3కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈనెల 8న మహిళ దినోత్సవం రోజు ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్‌లు ధరించి ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. మోదీ పెద్దన్న అని రేవంత్ రెడ్డి సంబోదించారని.. దీంతో బీజేపీ - కాంగ్రెస్ ఒక్కటే అని అర్థమవుతోందన్నారు. ఒక్క రూపాయి కేంద్ర బడ్జెట్‌లో ఇవ్వని మోదీ ఎలా పెద్దన్న అవుతాడో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

## మెదక్ పార్లమెంటు బరిలో కాటా శ్రీనివాస్ గౌడ్ కు అవకాశం ఇవ్వాలి

- కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు



**టీ మీడియా, మార్చి 4, పటాన్ చెరువు :**
అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిన పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ దాదాపు లక్ష ఓట్లు సాధించడం జరిగింది. అలాంటి నాయకునికి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇస్తే ఖచ్చితంగా గెలుస్తాడని నమ్మకముంది కులాలకు మతాలకతీతంగా ప్రతి ఒక్కరి ఆదరాభిమానాలు సంపాదించుకున్న కాటా శ్రీనివాస్ గౌడ్ బరిలో ఉంటే బిజెపి నాయకులకు టిఆర్ఎస్ నాయకులకు దీటుగా ఎదుర్కొని కాటా శ్రీనివాస్ గౌడ్ విజయం సాధిస్తాడని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ధీమా వ్యక్తం చేస్తారు. అలాంటి నాయకుడికి అవకాశం ఇస్తే రాత్రి పగలు కష్టపడి 100కు 100 శాతం పార్లమెంట్లో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ లోకి తెరాస నాయకులు చేరిక

**టీ మీడియా, మార్చి 4, గోదావరిఖని:**
రామగుండం నియోజకవర్గం లోని గత పాలనలో కొనసాగిన కార్పొరేటర్లు, తెరాస నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వద్దని వెళ్ళిన వారిని బతిమిలాడిన పార్టీలోకి ఆహ్వానించలేదని, 100 శాతం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కోసం పనిచేసే నాయకులను పార్టీలోకి అనుమతి ఇచ్చామన్నారు. గత ప్రభుత్వంలో చేసిన కార్పొరేటర్లు, నాయకులు తమ సొంత నిర్ణయంతో పార్టీలోనికి రావడానికి స్వాగతించాం. హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గానికి చెందిన 18 మంది తెరాస నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇందులో తెరాస మేయర్ బంగి అనిల్ కుమార్ తో పాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ఐటీ%ం% పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు, రామగుండం శాసన సభ్యుడు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

## నీలం మధు ముదిరాజ్ ని మల్లన్న జాతరకు ఆహ్వానించిన ఉట్ల యాదవ సంఘం



**టీ మీడియా, మార్చి 4, జిన్నారం :**
జిన్నారం మండలం ఊట్ల గ్రామా మల్లన్న జాతరకు ముఖ్యఅతిగా రావాలని ఆహ్వానం పలికిన ఉట్ల యాదవ సంఘం సభ్యులు అదేవిధంగా జాతర కార్యక్రమానికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు జుర్రు శ్రీశైలం యాదవ్ వనం మల్లేష్ యాదవ్ జుర్రు పర్వతాల యాదవ్ బత్తుల సత్యనారాయణ వనం లక్ష్మణ్ యాదవ్ బత్తుల మహేష్ యాదవ్ వనం నరసింహులు యాదవ్ కాంగ్రెస్ నాయకులు మన్నే రఘు వీరబోయిన సాయికుమార్ చింతలచెరువు బిక్షపతి సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.